# ధర్మబోధిని

[బ్రహ్మసాధనాశ్రమ పక్షమున ప్రతిశనివారము ప్రకటింపబడును.]

ధర్మంచర । ధర్మాత్ పరం నాస్తి । ధర్మః సర్వేషాం భూతానాం మధు.

సంపుటము ౧. సంచిక ౧౩. | కాకినాడ:—శనివారము, ౨౬, మార్చి, ౧౯౨౧. | చందా సం॥ రు. 3 విడిసంచిక అ ౧.

## ఓమ్.

### ప్రాతఃకాలము.

ఓ ప్రాణస్వరూపా! పరమదేవతా! కరుణామయా! ప్రభూ! పరమేశ్వరా! గతరాత్రియందు నీకృపచే సుఖముగా నిద్రించితిని. తిరిగి నీకృపవలననే లేచుచున్నాడను; దీనబంధూ! ఈదిన ప్రారంభమునందు నీకు శరణాగతుడనై నీకు నమస్కారములు చేయుచున్నాడను. దయామయా! నీయందు నిష్ఠను భక్తిని స్థిరముగానుంచి నీకు ప్రీతికరములైన కార్యములను గావించుచు దినమును గడుపునట్లు ఆశీర్వదింపుము.

(శివనాథశాస్త్రి.)

---

ఎవడు తన జీవితము నంతయు భగవత్సేవయందు గడుపునో, వాడు ఎన్ని యాపదలు గలిగినను సంతోషముతో భరించును. అట్టివాడు తనధనమును, హృదయమును తుదకు ప్రాణమును సహితము భగవదార్పణము జేసి స్థిరమైన యానంద పదవిని బొందుచున్నాడు.

(మహామ్మద్.)

---

మంచివాడెవ్వడు? భక్తిగలవాడు. భక్తికలవాడెవ్వడు? సత్యప్రవర్తకుడు. బలముగలవాడెవ్వడు? ఓర్పుగలవాడు. బుద్ధిమంతుడెవ్వడు? తనస్వభావమును గుర్తెరిగినవాడు.

(బుద్ధుడు.)

---

## బుద్ధి—భక్తి.

ఎంత త్యజింతువో యంతపొందుదువు. ద్విగుణముగ త్యజింపుము, ద్విగుణముగ బొందుదువు. దశగుణముగ త్యజింపుము, దశగుణముగ బొందుదువు. ఇది యభ్రాంతనిశ్చితసత్యము. నీవు సర్వత్యాగివగు దీనుడవై యీశ్వరాన్వేషణమును జేసితివేని, జగత్తు నీదృష్టాంతమును గ్రహించును; నీమీద నందరు నాధారపడియుందురు. జగత్కల్యాణార్థమై, నిశ్వాసము విడుచు నంతటి యానాయాసముతో సమస్తమును బరిత్యజించుచున్నావు; సోదరులకిచ్చుచున్నావు; దీనిలో నీకుగష్టమేమున్నది! కాని యీవైరాగ్య మెంతదూరము నడచును; క్రమముగ నిచ్చుచున్నావు; ఎంత దూరమిత్తువు? జగత్తుమీది నీప్రేమ సర్వస్వమును శోషణముచేయ నారంభించెను. ఎంతదూరము శోషణము చేయును; నీకు దారపుత్రులును బరివారమును నుండుట నీవెరుగవా; ముందునీవిషయమును జూచుకొని, తరువాత నీదారపుత్రుల సంబంధమైన యవశిష్టములను దీర్చి, మిగిలినదాని నీశ్వరుని సాధార పరివారనకిచ్చుట, భక్తిశాస్త్రమునకు విరుద్ధము. ముందు దారపుత్రులను దృప్తిపరచి, యవశిష్టమైన ధనముతో జగత్కల్యాణమును సాధించుట, బుద్ధిశాస్త్రవిషయము. భక్తిశాస్త్రమతమున ముందుగ జగత్తునకిచ్చి యవశిష్టమైనదానితో దనయొక్కయు బరివారముయొక్కయు గార్యములను దీర్చుకొనవలెను.

(కేశవచంద్రసేను)

# పలూరు ఆదిమాంధ్ర మహాజన సభ.

——:-:o:-:o:——

(అధ్యక్షులు, శ్రీ మా. వెం. భాగ్యరెడ్డిగారి ప్రసంగము లోని భాగములు.)

## సమానత్వము.

ఈదేశములో, మే మెవరమై యుంటిమి, ప్రస్తుతము, యేమై యున్నారము. యనుప్రశ్న మాటి మాటికి మమ్ముల కదలించుచున్నది. స్వప్నములో కూడా జాగ్రత పరచుచున్నది. ప్రపంచములో నే జాతియు, తన్నుదా తెలుసుకొనిన తర్వాత నింకొక జాతిలో గలసిపోవుటకు నిష్టపడదు. పోలెం డంత చిన్నజాతి కూడా రష్యాయంత పెద్దజాతిలో సంతిర్భుక్తమగుటకు ఇష్టపడలేదు. నేడు ఐర్లాండులో జరుగుచున్న పోరాటము కూడ నిదియె. ఐర్లాండు తనభాషను తనప్రత్యేకతను గోల్పోయి, ఆంగ్లేయజాతిలో లీనమగుటకు సమ్మతింపక యే సమానత్వముకొరకు పలుపాట్లు బడుచున్నది. నీగ్రోజాతివారును నేడు ఈసమానత్వసమరములో జేరుకొనినట్లు మా ఆదిహిందువులుకూడ, తమ జన్మభూమియగు నీహిందూదేశముపై నభిమాన మునయించినది. ఆదిహిందువులు, హిందూదేశములో నాత్మగౌరవముగల నితరజాతులు పొందుచున్న హక్కులను, సమానముగ పొందుటకు నభిలషించుచున్నదే గాని, యితరజాతుల స్వార్థపిశాచమునకు నంతర్భుక్తముగా గోరుటలేదు. వారు తిని పారవేసిన ఎంగిలికి ఆశపడి నూడుటకు నిష్టపడుటలేదు.

హిందువులు తాము భూదేవతలని గర్వభావములు గలిగి, గుణకర్మస్వాభావిక వర్ణ వ్యవస్థను నెప్పుడు మంటగలపి, ఆశ్రమధర్మములు వీడిరో, అప్పటినుండియే మమ్ముల కష్టసాగరములో పడత్రోయ ప్రారంభించిరి. దానిఫలమే యిప్పుడు తామే దాసులై కుండుచున్నారు.

ఈవిషయమై జపానుదేశము, హిందూదేశజులకు మంచిపాఠము నొసగగలదు, వారుతమ కులగర్వమును నెప్పుడు భస్మీభూతముచేసిరో తమకన్న నీచులని భావించువారిని తమసమానముగ నెప్పుడు గౌరవించిరో అప్పుడే వారు లోకములో గౌరవించబడిరి. మదాసు రాష్ట్రమంత దేశమైనను లేకున్నను, జపానురాజు ప్రపంచములోనున్న చక్రవర్తులతో సమాన చక్రవర్తిత్వముబడసి, ప్రకాశించుచుండుట, జూచియైన మా, దురదృష్టదేశవాసులు కండ్లు తెరవకుండుట వారికర్మ ఫలమన వలసినదిగాని మరేమని చెప్పవచ్చును?

## ఎందు గలడు?

పిపాసగల వ్యక్తి, గర్వముతో నాకాశమువంక నిరీక్షించిన లాభములేదు, కడునమ్రతతో వంగి భూగర్భమునమున్న పాతాళగంగను నాశ్రయించిన సుఖముగలదు. అప్పుడే వానిబ్రతుకు సులభము కాగలదు.

తల్లి కండకావరముగల బిడ్డలను లక్ష్యపెట్టదు. ఆమె, వికలాంగులు, దుర్బలులగు బిడ్డలను నెక్కువ ప్రేమించుచు నిరంతరము వారిపైననే గురియించునట్లు మీరు నిజమైన దయగల ఈశ్వరభక్తు లగుదురేని పొండు? అదిగో తేమగల భూమిపై శిథిలమైన పూరిగుడిసెలో ఆకలి ఆకలి యను నార్తధ్వనిని వినుడు, పరచుకొనుటకు చాప చింపైనను గతిలేక, నట్టినేలపైబడి యున్న ఆబిడ్డ కాళ్లు చేతులు కదలించలేక తమతల్లి యశ్రుధారలు పాలని భ్రమించి ఆహా! ఎట్లు నోరు చప్పరించుచున్నదో ఒకసారి చూడుము. అదిగో నిమీలిత నేత్రుడై శ్వాసములు బహుతీవ్రముగ లాగుచు విడుచుచు మూలుగుచున్న తనప్రియుని ముఖము మేఘములలో మెరయు మెరపు[illegible]హాయమున నప్పుడప్పుడు గాంచి ఎట్లు నులికిపడుచున్నదో చూడుడు. రండు ప్రియులారా! నొకసారి రండు, కృత్రిమ తీర్థయాత్రలు కొంతవరకు మానుకొని ఇట్టినిజమైన తీర్థములు సేవింతము. నీవు ఇతరులను తరింపుము. దేవుడు నిన్ను తరింపును. ఆశృంగార కలశములతో తళతళ మెరయు మందిరములలో లేడు, అతడు అదిగో శిథిలమైన పూరిగుడిసెలలోగలడు. ఆలాపుగల ఘంటల ధ్వనులలో లేడు అదిగో, ఆర్తనాదముగల రోదన స్వరములలో గలడు.

ఇట్టి యవస్థలోనున్న ఆరుకోట్ల ప్రజలలో లేనిదేవుడు ***కోట్ల పండాలలోను, నాలుగుపూటల భోజనము బలుపుగ పొద్దుగల బొర్రలు పెంచిన కుక్షింబరులలో నున్నాడని విశ్వసించు ఆది హిందేతరులారా! పక్షపాతమును అంధపారంపర్యమును వదిలి, మీముక్తికి మీరు సేవా మంత్రమును జపించుడు. నిజము కనుగొని దేశమును శాంతమయముగా జేయుడు.

## నీచు లెవరు.

దేశదుఃఖము శమింపజేయునటువంటి ఏ పనిని గాని నీచముగా భావించకూడదు. అది పరోపకారముగాను, ఈశ్వరసేవగాను, గ్రహించవలయును. పురోహితుడగు (ప్రజాహితము గోరు) బ్రాహ్మణుని కర్మకును ప్రజలప్రాణము కాపాడు త్రోవ లూడ్చువారును మైల నెత్తువారును, పీనుగ లెత్తువారును, స్వయముగ మడక నెత్తి నేలదున్ని వ్యవసాయము చేయువారును, ఇతరుల మేలులలోనె తమజీవితము నర్పించి ఒకపూట నన్నమైన సరిగ భుజింపక ఉపవాస వ్రతధారులును నగు ఆదిహిందువుల కర్మకును నేమాత్రము భేదము లేదని గ్రహించవలయును.

కాన ఆత్మగౌరవముతో, ఉత్సాహముతో పని జేయవలయును.

చెప్పులు కుట్టువాడు నీచుడు కాడు, ఆ చెప్పులు తొడుగుకొని, కుట్టి ఇచ్చిన వానిని నీచుడని భావించువాడు నీచుడు.

మురికి నెత్తువాడు నీచుడుగాడు, అట్టిమైల తీసి దేశము ననారోగ్య స్థితినుండి కాపాడువానిని హీనముగ జూచువాడు, నీచుడు.

గుర్రపుపనివాడు నిమ్నుడు కాడు, గుర్రముపై సవారిజేయుచు. గుర్రమురక్షించు పనివానిని నీచునిగా జూచువాడు హీనుడు.

కావున దేశమును బాగుపరచు ప్రతి సత్క్రియ నీశ్వరార్పితముగా జేసి శుభ్రముగా నుండవలయును. అట్టికర్మలు నీచమని భావించి మనల న్యూనతగా జూచినచో సహాయ నిరాకరణ మంత్రముద్వారా అట్టివారికి గుణపాఠమునిచ్చి మన ఆత్మగౌరవము కాపాడుకోవలయును.

---

ఆహ్వాన సంఘాధ్యక్షులు నరాలశెట్టి దేవేంద్రుడుగారి యుపన్యాసములోని భాగములు.

## బ్రాహ్మణ బ్రాహ్మణేతరులు.

ద్వేషము, అసూయ, ఈర్ష్య మొదలగు దుర్గుణములను మన హిందూసంఘమునుండి బారద్రోల వలయును. ప్రేమరసమును సంఘములో వెదజల్లి అయికమత్యమునకయి అందరును పాటుబడవలయును.

హిందూసంఘములో ఏమయినను లోపము లున్న యెడల నాయకులందరును ఒకగొప్ప సభచేసి ఒక తీర్మానమునకు వచ్చి సంఘీభావముతో పెట్టనికోట వలె మెలంగవలయును. బ్రాహ్మణేతరుల దుస్థితికి బ్రాహ్మణులు కారకులనియు, పంచముల దుర్గతికి బ్రాహ్మ (బ్రాహ్మణేతరులు కారకులనియు చెప్పు సూత్రమును యేమి విశ్వసింపము. బ్రాహ్మణులు ఒకప్పుడు మహోన్నత స్థితియందుండి నేడు అధోగతి పాలగుటకు ఎవరు కారకులు. ప్రపంచమున కంతకును సింహస్వప్నమయి మహారాజ్యములను అన్ని విద్యలను సాధించిన క్షత్రియుల పతనమునకు కారకులు ఎవరు. ఆర్యావర్త వైశ్యులు కుబేరులనియు కుబేరునికిసహితము అప్పిచ్చెడివారని జగద్విఖ్యాతిగాంచిన ఆర్యావర్తపు వైశ్యుల బీదస్థితికి కారకులు ఎవరు. కాలము యొకరిని ఓర్వజాలదు. మనదుర్గతికి ఒకరినొకరు నిందించుకొనక దేశసౌభాగ్యమునకై అందరును పాటుపడుదురుగాక. కులకక్షలతోగాని రాజకీయ యుద్ధములతో గూడిన వైరములతోగాని మాకు బనిలేక మాముక్తికయి పాటుపడు దేశభక్తులకు మా సహాయమును తెలుపుచుందుము.

## మన కష్టసుఖములు.

ఇంతమంది దేశభక్తులు స్వార్థమునువిడి మన బంధవిముక్తికయి పాటుపడుచున్నారు. ఇక మనకష్టములు విముక్తిగాంచగలవు. మరియు మన అభ్యుదయము దగ్గరలోయున్నదని మీరందరు తెలుసుకొనవలయును. మనలోయున్న త్రాగుడు జూదము మొదలగు ఘోర పిశాచములను దూరముగ తరుమవలయును. ఇది మనబుద్ధిని నాశనముచేసి ఆత్మగౌరవ శూన్యులనుజేసి మర్యాద మంటగలిపి స్వార్థపరులయొక్కయు దేశద్రోహులయొక్కయు చేతులలో మట్టిబొమ్మలుగా చేసి అనేక దుర్మార్గములకు మూలమై మనసంఘమును నపకీర్తిపాలు జేయుచున్నది. ఓ సోదరులారా, వినుడు. గమనింపుడు. మనకు పెద్దపెద్ద పరీక్షలు యుద్యోగములు అగత్యములేదు. మనకు స్వల్ప విద్యచాలును. వ్యవసాయము చేతిపనులు వర్తకము మొదలగు వృత్తులలో చొరవగా ప్రవేశించి మనజాతిని సౌభాగ్యవంతముగా జేయవలయును. మనబిడ్డలలో కొందరు పాలేరితనమును చేయుచున్నను, కొందరికయినను ఈవృత్తులు తప్పక నేర్పించవలెను. రయితులవలననే మనకు ముక్తిగలదు. వారి నాశ్రయించి మనము అభివృద్ధిలోనికి రావలయును. వారిని తిరస్కరించి అవిధేయులమై ఏమతములో కలసినను లేక నెటులు పోయినను మనగతి దుర్గతియె యగును.

---

సత్యమేవజయతే

ధర్మసాధని

శనివారము, ౨౬, మార్చి, ౧౯౨౭.

## ఆది హిందూ సభలు— బ్రాహ్మణేతర సభలు.

——:o-o:-o:-o:-o:-o:-o:——

ఆదిమాంధ్ర సభలయొక్కయు, బ్రాహ్మణేతర సభలయొక్కయు చర్చలను పరిశీలించువారికి, ఆదిహిందువులు ఆదిహింద్వేతరుల—బ్రాహ్మణ బ్రాహ్మణేతరుల—పైన, బ్రాహ్మణేతరులు బ్రాహ్మణుల పైన, దండయాత్ర సలుపుచున్నట్లు గన్పట్టును. హిందువులు తమయెడ ఘోరఅన్యాయము చేసిరని ఆదిహిందువులును, బ్రాహ్మణులు తమ్ము అధోగతి పాలు చేసిరని బ్రాహ్మణేతరులును నొక్కిచెప్పుచున్నారు. ఆదిహిందువులు తమ శత్రువులగు హిందువులనుండి, బ్రాహ్మణేతరులు తమ విరోధులగు బ్రాహ్మణులనుండి విడివడి, అతిరోషముతో సభలు జరపుచున్నారు; నేరము లెన్నుచున్నారు; ప్రతిక్రియలు ప్రయోగించుటకు నిశ్చయించుచున్నారు. ఆసభావృత్తాంతములు పఠించు వారలకు ఆయా తెగలనడుమ గాఢవైరమేదో పాదుకొని యొకరినుండి యొకరిని చీల్చుచు నిరంతర కలహమునకు కారణముగ నున్నదని తోచకమానదు.

నిజముగా అట్టివిరోధ మేదైన కలదా? ఎవరి వృత్తులువారు అనుసరించుచున్నారు. ఎవరి త్రోవను వారు నడచుచున్నారు. ధనాఢ్యులు, విద్యాధికులు, భక్తవరులు, అన్నివర్ణములనుండి బయలుదేరుచున్నారు. ఎవరి జీవనము వారిది. ఎవరి అభివృద్ధివారిది. ఒకరితో నొకరికి సంబంధములేదు. ఇట్లు వేరువేరుగా జీవించు భిన్నవర్ణములవారికి కలహకారణము లేవి యుండగలవు? కాని యొకటిమాత్రము కాన్పించును. ఒక తెగకంటె నొక తెగ శ్రేష్ఠమను భావము బాగుగ అందరిలో కలదు. ప్రతికులస్థులు తమకంటె కొందరిని హీనముగా చూతురు. అందునకు కారణము వారికి వివిధవృత్తులను గూర్చియున్న విపరీతభావములు. ఒక వృత్తికంటె, ఒకవృత్తి హీనముగా చూడబడుచున్నది. అందువలన ఒక వృత్తి ననుసరించు వారికంటె ఒక వృత్తి ననుసరించువారు హీనులుగా పరిగణింపబడుచున్నారు. పంచములలో, మాదిగకన్న మాల శ్రేష్ఠుడనుకొనును; బ్రాహ్మణేతరులలో చాకలికంటె కాపు అధికుడని భావించును; బ్రాహ్మణులలో నియోగికంటె వైదీకి శ్రోత్రియుడని తలంచును. మరియు నిటీవల ప్రభుత్వఉద్యోగములు క్రొత్తగా వచ్చినవి. ఇక వీని నాశ్రయించువారికి కేవలము పైదృష్టియె. వారికంటె గొప్పవారెవరును లేరనియె వారి తలంపు. వృత్తులలో గల నిమ్నోన్నతులను బట్టి కులములలో నిమ్నోన్నతు లేర్పడినవి. ఆ నిమ్నోన్నత తారతమ్యముల వలన ఒకరింకొకరిని దూరముగా నుంచుట, ఒకరితో నొకరు భోజన ప్రతిభోజనములు, సంబంధ బాంధవ్యములు కలిగియుండకుండుట సంభవించెను. కులము లెట్లు, ఎవరివలన, పూర్వము స్థిరపరుపబడినవి యని విచారించుటవలన ఏమిలాభము? ఎట్లు ఏర్పడిననేమి, ఎవరిచే స్థాపింపబడిన నేమి, నిష్పక్షపాత బుద్ధితో యోచించిన, నేడు హిందువులని పిలువబడు వారెల్లరు—బ్రాహ్మణులు, బ్రాహ్మణేతరులు, పంచములు—కులముల కట్టడికి దాసులై వృత్తులనుగూర్చి విపరీతభావములు కలిగి లేనిపోని ఎక్కువతక్కువలు తమలో తెచ్చిపెట్టుకొనుచున్నారని మనకు బోధపడును. వృత్తులు ఈరోజులలో తారుమారగుచున్నవి; కాని ఒకడు ఒక కులములో పుట్టినంతమాత్రమున, కులవృత్తి ననుసరించకపోయినను, ఆకులమునకు చూపబడు గౌరవమునో, హైన్యమునో పొందుచున్నాడు. అయినను కులభేదము వైరముపై ఆధారపడియుండలేదనియు, వృత్తి తారతమ్యములపైనె ఆధారపడి యున్నదనియు చెప్పవలెను. కులభేద సమస్య బ్రాహ్మణేతరులదె, లేక, ఆదిహిందువులదె యని తలంచుట భ్రమ. అది యావత్తు హిందూసంఘమునకు చెందినది.

రెండుమూడు సంవత్సరములకు పూర్వము వరకు కులభేదమునందలి వైపరీత్యమును తొలగించుటకు హిందువు లందరిచే హిందూసంఘ సంస్కరణసభలు జరగుచుండెడివి. ఇప్పుడు అట్టిసభలు అక్కడక్కడ జరగుచున్నను, వానికంటె నేడు బ్రాహ్మణేతర సభలు, ఆదిహిందూసభలు, బయల్వెడలి ప్రాముఖ్యత

వహించుచున్నవి. కులము పోగొట్టుటకు బ్రాహ్మణేతర సభలె, ఆదిహిందూసభలె నెక్కువ తోడ్పడగలవని విశ్వసింపబడుచున్నవి. హిందూ సంఘ సంస్కరణ సభలు మూలపడుచున్నవి. కులభేద సమస్య ఎట్లు హిందూ సంఘమునకంతకు సంబంధించినదో, ఏవిధముగా సకల వర్ణములవారు కులభేద శృంఖలములనుండి విడిపడుటకు యత్నింపవలెనో, పూర్వము హిందూ సంఘ సంస్కరణ సభలలో చర్చింపబడు చుండినట్లు, ఇప్పుడు పైసభలలో జరుగుటలేదు. బ్రాహ్మణేతరులు వెలమ తెలగ, చాకలి మంగలి, గొల్ల కాపు మొదలగు భేదములు తమలో కలిగియుండియు, అందరు కలసి బ్రాహ్మణులపై దాడి వేయుచున్నారు. 'మాదిగ మాలపల్లెకు ఆవల వసింపవలెను; మాలలతో కలసి భుజింపగూడదు' అను ఆచారము తమలో ప్రబలియున్నను, పంచములందరు ఏకమై బ్రాహ్మణ బ్రాహ్మణేతరులపై కత్తులు నూరుచున్నారు. బ్రాహ్మణేతర సభలు, ఆదిహిందూసభలు కులభేదము యొక్క నిజస్వరూపము గుర్తించుట లేదు. వారేదో యితరులు మాత్రమె అన్యాయముగ నడచుచున్నట్లు తలంచుచున్నారు; ఇతరులతో యుద్ధముచేసి వారిని పడగొట్టుటె తమ ధర్మమని నమ్ముచున్నారు. కాని అందరును గుడ్డివారలె యనియు, అందరు కుల కట్టడినుండి తప్పించుకొనవలెననియు వారు బాగుగ తెలిసికొనజాలకున్నారు. వారు ప్రత్యేక సభలు జరపుకొనుచున్నను, అంత తొందర లేదు. తాము తమయందు దృష్టినిలిపి కులభేద దాస్యమునుండి దూరమగుటకు యత్నించిన మంచిదె. ఆవిషయమై కంటె ఇతరులను నిందించుట యందు, ఇతరులు తమకు శత్రువులని ప్రకటించుటయందు తమ పాండిత్యమును కనబరచుచున్నారు. ఈసభలమూలమున దేశమునకు మేలు కలుగునని తలంచుటకు వీలులేకున్నది. ఈసభలయందు కులభేద విచారణకంటె రాజకీయ విషయ విచారణయె యధికముగానుండుటను బట్టి యవి రాజకీయ తంత్రాంగముచే బయలువెడలెనని దృఢపడుచున్నది. ఈసభలు గొప్ప రాజకీయ కక్షలు పెంచుటకు తోడ్పడుచున్నవి. వీని మూలమున దేశము ఐకమత్యము పొంది వర్ధిల్లునని తలంపజాలకున్నాము. ఏ సభలు జరగినను ఋషుల పద్ధతని కూలద్రోయుటకె జరుగవలెను. అంతియగాని, అందరును దానికి దాసానుదాసులై కొన్ని తెగలపై దండెత్తుట యెంతమాత్రము తగదు. వృత్తులన్నియు గౌరవనీయములె యనియు, ఏవిధవృత్తుల నవలంబించువారి నైనను అభేద్యములగు పర్వతముల వంటి ప్రాకారములు నిలుచుట అనావశ్యకమనియు, వారియందు పరస్పర సంబంధములు పెంపొంది ఏకజాతీయత ప్రబలుట సమంజసమనియు నుద్బోధించుటకు దృఢ ప్రయత్నములు తిరిగి సలుపబడవలెను.

---

ఏలూరు ఆది హిందూ మహాసభ:—

ఈనెల ౨౨ వ తేదిన ఏలూరులో జరగిన ఆదిహిందూ మహాసభను మేము పైనిపేర్కొనిన యంశములు వర్తించును. మాదిగలు సభలో పాల్గొనినట్లె కాన్పింపదు. జీసస్ చెప్పినరీతిం తనయందు లోపముల నుంచుకొని యితరుల లోపములనెంచుట తన కంటిలో దూలముంచుకొని యితరుల కంటియందున్న నలుసును తీసికొమ్మని' నటు లుండునని ఆది హిందువులలో నగ్రేసరులు వారికి చెప్పుచున్నాము.

---

# తండ్రి ప్రేమ.

—౦-:౦:-౦—

ఈనెల ౧౬ తేదీని కాకినాడ జగన్నాయకపురమునందలి రామారావుపేటలో అగ్ని ప్రమాదము లేచి షేయిక్ అల్లీ యను దర్జీ యిల్లును మరికొన్ని యిండ్లును కాలిపోయెను. దర్జీ క్రొత్త భార్యయు, మొదటి భార్యబిడ్డలును భయమునకు పారిపోయిరి. ౯ మాసముల కుమారుడు ఇంట కుర్చీపై నిద్రించుచుండెను. షేయిక్ అల్లీ త్వరగా వచ్చి లోన ప్రవేశింపబోగా బంధువులు కలిసిన యొక యాపదస్థుడు, పాప మతడా నిప్పులలో బడి చనిపోవునని తలచి మంటలమధ్యనుండి అతని వెలుపలికి ఈడ్చుకొనిపోయి బిడ్డను వెలుపలికి తీసియున్నామని చెప్పెను. అప్పుడతడు తనకు చూపుమని యడిగెను యింతలో పోలీసుభటులు అతనిని గట్టిగా పట్టుకొని, యిల్లు అంటుకొని చాలాసేపైనది. యిక నీబిడ్డ బ్రతుకుట కష్టము, కాబట్టి నీ విందులోనికి పోవద్దని బ్రతిమాలిరి. అప్పుడతడు తన బిడ్డను కంటితోనైనను చూచుటకు సెలవిమ్మని గొప్ప యేడ్పుతో బ్రతిమాలెను. తుదకు పోలీసువారు నిప్పులలోనికి పోకుండా దూరమునుండి చూచుటకు సెలవిచ్చిరి. తక్షణమే భటుల చేతులనుండి విడుదలపొంది, బిడ్డనుమాత్రమే రక్షించవలెనని ఉద్రేకము గలవాడై మండుచున్న నిప్పులపై పాదరక్షలతో నడచి కాలుచున్న తలుపు వద్ద నిలువబడి బిడ్డను తేచూచెను. ఇంతలో బిడ్డ కెవ్వున కేకవేసెను. మిద్దె మండుచుండగనె, లోపల నిప్పు ప్రవేశించి కుర్చీ కాళ్ళు కూడా కాలుచుండెను. ఇట్టి అవస్థలోనున్న బిడ్డను వస్త్రము చుట్టి సంతోషముతో నిప్పులలో నడచి భుజముపై వేసుకొని వెలుపలికి పరుగిడివచ్చెను. పిల్లవాడు ప్రాణముతో నుండుట చుట్టునున్న ప్రజలు చూచి సంతోషభరితులైరి. ఆతండ్రి యొక్క ప్రేమ గాక మరేది అగ్నిలో దూకి బిడ్డను రక్షింపగలదు?

(రవి.) టి. ఇశ్రాయేల్ రాజు.

## "అంబే"—"అంబా".

—————o:o:o—————

,,దూడం బేయని యార్చ నాకటను దోడ్తో ధేను వంభా యనుజా''

(భక్తచింతామణి.)

భగవంతునికి మనపై నెంతయో ప్రేమగలదు. ఆప్రేమ యిట్టిదని మనము స్పష్టముగా వర్ణింపనేరము. కాని దూడకును ధేనువునకును గల ప్రేమానుబంధమును ఒక్కింత తిలకించినచో ఆ ప్రేమయొక్క స్వరూపము మనకు కొంతవఱకు బోధపడకమానదు. దూడ యే పశులశాలలోనో కట్టుకొయ్యకు కట్టబడియుండును. అనతి దూరమున ఏ పచ్చిక పట్టునందో ఆవు మేతమేయుచుండును. కాని ఆకలిచే ,,అంబే'' యని దూడ యఱచినంతనే మేయుచున్న మేతను మాని యెచ్చటినుండియో ఆవు గబ గబ పరుగెత్తుకొని వచ్చి బిడ్డకు పాలను చేపి ఆకలిబాధను తీర్చుచున్నది. ఆహా! యేమి నోరులేని యీ పశువుయొక్క వాత్సల్యము! ఎన్ని పర్యాయములు మన మీదృశ్యమును గాంచి ఆశ్చర్య మగ్నమానసులమై యుంటిమి? అనుదినమును మనము వీక్షించుచున్న యీ విషయము మన కేమి నేర్పుచున్నది? నోరులేని యీ పశువుల చర్య మూలమున జగజ్జననికి మనపై గల ప్రేమ సువ్యక్తమగుట లేదా? కాని మనమేల ఆ పరమమాత యొక్క వాత్సల్యాతిశయమును అనుభవింప జాలమైతిమి? అనుభవింపనిచో లోప మెవ్వరిది? ఆ తల్లిదా? మనదా? ప్రేమ పూర్వకముగా మనల నీలోకములో జన్మింపజేసిన ఆమహా జననిపై, తల్లి గర్భములో నున్నపుడు మనలను వేయి కండ్లతో కనిపెట్టియుండిన అపరమ జననిపై, పుట్టినదాది మన కోర్కెలను కలుగనీయక కాచియుండిన ఆ ఉత్తమ జననిపై, నిత్యమును మనకు బహువిధ సౌఖ్యముల ప్రసాదించుచున్న ఆజగదేక జననిపై లోపమును మోపగలమా? నిశ్చయముగా ఆ పరమ జననియందు లోప ముండనేరదు. ఎన్నడైనను మనము ఆకలితో ఆమెను ,,అంబా'' యని పిలిచియుంటిమా? ,,నీవు రానిచో నేను బ్రతుకజాలను తల్లీ! రా!''యని వేడుకొనియుంటిమా? అమాతకై మన హృదయ మేనాడైన గిల గిల తన్నుకొని యుండెనా? చూడుము. తల్లియొక్క రాక యిసుమంత తడవయినచో దూడ యెంత కొట్టుకొనునో? కట్టుకొయ్యను కదలించి లాగివేయును గదా! కలదా మన డెందములో అట్టి ఆరాటము! ఉన్నదా మన హృదయములో అట్టి ఉత్తలపాటు! లేనిచో మన మెట్లు ఆ జగన్మాత యొక్క ప్రేమామృతమును గ్రోల గల్గుదుము! ఆ జగజ్జనని మనము ప్రార్థించుటలేదో యని సంశయము కలుగునేమో! ప్రార్థింపకేమి? ప్రార్థించుచునే యున్నాము. కాని మన ప్రార్థన లోక ప్రార్థన లేనా? మన ప్రార్థనలు సామాన్యముగా గ్రామఫోను పాటలైనవి; చిలుకల పలుకులైనవి; గోకటి పాటలైనవి. మన ప్రార్థనలు మనకు గల అద్భుత జ్ఞాపకశక్తిని ప్రకటింపవచ్చును. మన ప్రార్థనలు మన పాండిత్య విశేషమును వెల్లడింపవచ్చును. మన ప్రార్థనలు మన ధారణా శక్తిని ప్రచురపఱచవచ్చును. కాని మన హృదయ వేదనను అవి తేటపఱచుచున్నావా? ప్రార్థన యన్న కేవలము మాటల మూటగాదు; వట్టి వాగ్జాలము గాదు. ప్రార్థన వాస్తవమున అంతరంగికము, ఆధ్యాత్మికము. ఒక్క మాటయైనను ఉచ్చరింపకపోయినను మనము భగవంతుని ప్రార్థింపవచ్చును. కట్టా! మన ప్రార్థనలే అప్పుడప్పుడు మన కంఠమునకు ఉరిత్రాళ్లగుచున్నవి. ఆత్మ వికాసమునకు బదులు ఆత్మ వంచనమునకు తోడ్పడుచున్నవి. ఇంతకును ప్రధానమైన వస్తువు ఆకలి. హృదయములో భగవంతుని నిమిత్తము యథార్థమైన ఆకలి కలుగవలెను. ఈ ఆకలిని పరులు చూడజాలరు. ఎవ్వరంతట వారు ఏకాంతమున కూరుచుండి లోలోన చూచి తెలిసికొనవలెను. ఆకలి జన్మించిన వాడు ధన్యుడు. అతడు చేసెడు సాధనలెల్ల మాధురీసమేతములు. నామజపము చేయ నీ మధురము. కీర్తన పాడ నీ మధురము. ఈశ్వరస్తుతి చేయ నీ మధురము. ప్రార్థింప నీ మధురము. అతనికి సర్వము మధుమయము. ఆకలితో భుజించువానికి సర్వ పదార్థములును మధురములుగనే యుండును గదా! ఆకలి లేనివానికి యెంత చక్కగా తయారు చేయబడిన వస్తువులైనను వెగటుగానే యుండును. కడుపు నిండిన వానికి గారెలు చేదను లోకోక్తి అనృతము గాదు. మనము భగవంతుని నిజమైన ఆకలితో పిలువవలయును. అప్పుడు గాని అతని సహవాస మాధుర్యమును మనము గ్రహింపజాలము.

పా. స.

——

## మూడు ముత్యములు.

——:—c—:——

[ ,,శివశంభు'' అను ఉర్దు మాసపత్రికయందు మౌలానా రూమ్ గారి పేరట వ్రాయబడిన దానికి భాషాంతరము. ]

ఆదమ్ సృష్టింపబడిన పిదప సర్వ సృష్టికర్తయగు నీశ్వరుడు జిబ్రయీల్ (Gabril) అను దేవదూత కొక బంగారు పళ్లెరమిచ్చి, అందు మూడు ముత్యములనుంచి, ఆదమ్ కడకు దీసికొనివెళ్లి, ఆ మూడింటిలో నేదైనా ఒక దానిని స్వీకరించుటకై యడుగవలయుననియు, ఆదమ్ ఏదైనా ఒకదానిని దీసికొనగా మిగిలిన రెండింటిని దనవద్దకు దీసికొనిరావలయుననియు నాజ్ఞాపించెను. ఆముక్తిక త్రయం బేమి? ఒకటి వివేకము (wisdom), రెండవది విశ్వాసము (faith), మూడవది సిగ్గు (shame). ఆదమప్పుడు వివేకమను ముత్యమును గైకొనెను. జిబ్రయీల్ కడమ రెండు ముత్యములను భగవదాజ్ఞ ప్రకారము తీసికొని వెళ్ల బ్రయత్నించుచున్నతరి, ఆ మౌక్తికద్వయము ఆదము తీసికొనిన ముత్యముతో నంటుకొని, ఎడబాయనొల్లక యిట్లనెను:—,,నేటివరకు మన ముగ్గురము జంటగా నొక్కచోట గలిసి మెలిసి, ఒకరినొకరు విడచియుండు దుఃఖమును సహించలేదు. ఇప్పటికి నిట్టి విడబాపు అసాధ్యమే. ఎక్కడ వివేకపు ముత్యముండునో, అక్కడ తప్పక సిగ్గు, విశ్వాసపు ముత్యములుండును.'' జిబ్రయీల్ ఇది విని, ఆశ్చర్యనిమగ్నుడై, ఏమియు నేయుటకు దోచక నిశ్చేష్టితుండై, నిలుచబడియుండె. అప్పుడాకాశమునుండి భీషణవాక్యములు కొన్ని ఇట్లు వినబడియె. ,,ముత్యముల నొక్కచోటనే యుండనిమ్ము. విడదీయ నవసరము లేదు'' అప్పటినుండి మూడు ముత్యములు ఆదమ్ సంతతివారగు మానవుల నాశ్రయించియున్నవి. వివేకపు ముత్యము మెదడులో, విశ్వాసపు ముత్యము హృదయమందు, సిగ్గు ముత్యము నేత్రములందుండును. ఎవరీ మౌక్తికత్రయమును పిత్రియముగా బొందరో, వారు ఆదమ్ సంతతివారగుట కనర్హులు.

కే. రాములు.

——

**The Dharma Sadhani Press,**

COCANADA.

*All Kinds of Job work*
*in*
*English & Telugu*
*Promptly and Neatly*
*executed.*



## యోగము.

పరోక్షము: అపరోక్షము.

ధర్మశీవనమునకు తోడ్పడు ఉత్కృష్ట గ్రంథరాజము.

భక్తాగ్రేసరులు.

బ్రహ్మానంద కేశవచంద్రునిచే

విరచితమగు

సుప్రసిద్ధ గ్రంథమునకు

ఆంధ్రీకృతము.

వెల వి. పీ. ఖర్చులతో 5 అణాలు.

కావలయువారు:—

ధర్మసాధనీ కార్యస్థానము,

కాకినాడ.

అని వ్రాయవలయును.



## కేసరి—వస్తుత్రియము.

### లోధ్ర.

గర్భాశయ రోగనివారిణి.

స్త్రీలకు గలుగు బుతుశూల, బహిష్టు కాకుండుట, అకాల బహిష్టు, మైల జాస్తిగాను, తక్కువగాను పోవుట, కుసుమరోగము, సంతానహీనత, రక్తహీనత, మలబద్ధకము, సూతికావాతము, కీళ్ళ నొప్పులు, అరికాళ్ళు, అరచేతులు మంట మొదలగు స్త్రీసంబంధ వ్యాధులను కుదుర్చును. 24. బు రు. 5. 12 అవున్సుల బుడ్డి రు 3-0-0. 6 అవున్సుల బుడ్డి రు 1-10-0.

### అమృత.

రక్తశుద్ధి దాయకము.

ఇది రక్తహీనత, మలబద్ధకము, అజీర్ణము, కీళ్ళనొప్పులు, సోమరితనము, మేహవ్రణములు, సుఖసంకటములు, విస్ఫోటకము, దురుపుబ్బు మంట మొదలగు వ్యాధులను నివారించి శరీరమునకు కాంతి ముఖమునకు తేజస్సును యిచ్చును. 24. అవున్సులు రు. 5 12అవున్సులు బుడ్డి రు 3-0-0. 6 అవున్సుల బుడ్డి రు 1-10-0.

### అర్క.

సర్వజ్వర నివారిణి.

వాత, పిత్త, కఫ, విషమ, సన్నిపాతకాంచ, మన్యసన్నిపాత జ్వరములు జ్వరబిళ్ళ విషపడిశ మహోచ్చాయముగ కుదుర్చును. [illegible] రు 2-8-0; 3 అ రు 1-8-0; 1 అ 0-8-0.

కేసరికుటీరం, ఆయుర్వేద ఔషధశాల,

ఎగ్మోర్, మదరాసు.



**P. SUBBAROY.**

**Ayurvedic Pharmacy,**

*Sri Venkatesa Perumal koil Sannithy,*

TANJORE.

పి. సుబ్బారాయి.

ఆయుర్వేద ఔషధశాల,

శ్రీవెంకటేశ పెరుమాళ్ళు సన్నిధి, తంజావూరు.



38. శీతబేరి రక్తంబేరికి మందు:—రక్తబేదులను శీఘ్రమగు ఔషధము. ఉత్తర విరేచనములను నాపవచ్చును. డబ్బి 1కి 1 రూపాయి, వి. పి. చార్జి అను డబ్బిలవరకు 7 అణాలు ప్రత్యేకము.

39. విషతైలః:—ఎటువంటి తలనొప్పులయిన్ను, నోళ్ళునొప్పి, మెడనొప్పి, పక్కనొప్పులు, చేతులు కాళ్ళు నొప్పులు, మరిన్ని దేహములో కలిగే ఎటువంటి యేనొప్పులను ఈమందు నిదానముగ [illegible]రెండు లేక మూడుచుక్కలు రుద్దిన తక్షణం స్వస్థమగును. ఇదిగాక తేలు, కండిరీగబ్బలు, విషపురుగులు కరచిన ఈ మందును పైచెప్పిన ప్రకారం కరచినచోటున తోమినయెడల సౌఖ్యమగును. సీసా 1కి అణాలు 8, వి. పి. ఖర్చులు ఒకటిమొదలు 6 సీసాలవరకు అణాలు 7 ప్రత్యేకము.

40. కుసుమాంతకి:—ఇది మొగతనమువల్ల కలిగెడు సర్వ నొప్పులు, కంను జేబుకడం మొదలగునవి పోగొట్టి మొగతనమువల్ల కలిగిన బలహీనము అన్నిటిని స్వస్థపరచగలదు. వెల సీసా 1కి రూపాయి 1, వి. పి. చార్జి ఒకటిమొదలు 6 సీసాలవరకు 7 అణాలు ప్రత్యేకము.

బాలికె పానము.

మైన పూయుటవలనదద. ఒక నారము వాడిన లక్ష్యర గుణమిచ్చును. మంటయుండదు. మెల్లగా పనిచేయును. అన్ని తత్వములకు సరిపడును. ఒక సీసా ఖరీదు రు 2—0—0. 1 మొదలు 3 సీసాలవరకు వి పి, చార్జి 7 అణాలు అధికము. మావద్ద దొరకు ఆయుర్వేద ఔషధములయొక్క పేరులాగు కోరువారికి ఉచితముగా పంపబడును.

## అమృతాంజనము.

సుందరమైన 1921 ఉపయోగమైన

### క్రొత్తక్యాలండరు

విక్రియమునకు సిద్ధముగనున్నది.

క్యాలండరు వెల 1 కి 0-4-0 వి. పి. ఖర్చులు సహా 0-6-0

వెంటనె వ్రాసుకొనవలయును.

| కాపుర తైలము | పండ్లపొడి | మోహినీ తైలము |
|---|---|---|
| డబ్బి 1 కి, 0-6-0 | డబ్బి 1 కి, 0-2-0 | సీసా 1 కి, 0-12-0 |

## అమృతాంజనము

అన్ని నొప్పులకు దివ్యామృతము.

దగ్గు, శైత్యము, పడిశము, రొమ్ము పడిశము, తలనొప్పి, వాయువు నొప్పులు, పోట్లు,

బెణుకులు, బిళ్లలు, మొదలగు నొప్పులకు దివ్యామృతము.

చక్కని డబ్బితో సహా వెల రూ. 0-10-0. డజను 1 కి రూ. 6-0-0 పోష్టు ఖర్చులు వేఱు.

## అమృతాంజనము డిపో,

౧౦౯, ఫేరిరోడ్డు, ఫోర్టు, బొంబాయి, ౬, తంబుశెట్టివీధి, మదాసు.



శ్రీమాన్ వైద్యరత్న పండిత

డి. గోపాలాచార్లుగారు స్థాపించిన

## ఆయుర్వేదాశ్రమము.

55, ఆచారప్పన్‌వీధి, జార్జిటవున్, మదరాసు.

ఇంక, మామూలురీతిగా మందులు విక్రయింపబడును.

ప్లేగు, కలరా, ఇన్‌ఫ్లుయెంజా మున్నగు వ్యాధులకును. ఇతరవ్యాధులకును మందులు దొరకును.

వ్యాధివివరములను వ్రాసిన, మందులు నిర్ణయించి పంపబడును.

కోరువారికి క్యాటలాగు ఉచితము.

ఎన్. మాధవమీనన్ (ఆయుర్వేదాచార్య)

తంతి విలాసము } డి. దేశికాచార్యులు,
'పండిట్', మదరాసు. } జాయింటు ప్రొప్రయిటర్లు.


## ధర్మసాధని.

ప్రకటన పద్ధతి.

| | 1 సం॥ | ½ సం॥ | ¼ సం॥ |
|---|---|---|---|
| 1 కాలము. | రు. 60 | రు. 40 | రు. 24 |
| ½ ,, | ,, 40 | ,, 24 | ,, 16 |
| ¼ ,, | ,, 24 | ,, 16 | ,, 12 |

ప్రకటన ద్రవ్యము ముందుగానె చెల్లింపవలెను.


**Reg. No. M. 1094.**

**The Dharma Sadhani, Cocanada.**

(Printed and Published by K. Hanumanta Rao, at the Dharma Sadhani Press, Cocanada.)


**V. P.** *Rs.* *As.*

**To M. R. Ry.**

61 Jayanti Gaganna garu B. A., L. T.